

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 19 ఫిబ్రవరి 2026 పేజీలు 8

## రానున్న రెండేళ్లలో నల్లగొండ పట్టణాన్ని

# స్మార్ట్ సీటుగా తీర్చిదిద్దుతా





### రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రానున్న రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.బుధవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్, 41 వ డివిజన్ లలో సుమారు కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న పార్కుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణంలోని పార్కులన్నీటిని మోడల్ పార్కులుగా తీర్చిదిద్దుతామని, రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఉన్నట్లుగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్, తాగునీటికి అత్యంత ప్రాధన్యత ఇవ్వడం జరుగుతుందని, పట్టణానికి 24 గంటలు మంచినీటి సరఫరా ఉండేలా లతీఫ్ షాబ్ గుట్ట వద్ద ఇదివరకే తాగునీటి సరఫరాకు శంకుస్థాపన చేయడం జరిగిందని , శానిటేషన్ విషయమై ఇక పై పట్టణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మేయర్, డిప్యూటీ మేయర్ తో సహా కార్పొరేటర్లు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. (మిగతావార్త 2వ పేజీలో)

## రైతులందరూ తప్పనిసరిగా 'ఫార్మర్స్ రిజిస్ట్రేషన్' చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాల లబ్ధిని పొందేందుకు జిల్లాలో ఉన్న రైతులందరూ తప్పనిసరిగా "ఫార్మర్స్ రిజిస్ట్రేషన్" చేయించుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5,54,347 మంది పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతులు ఉన్నారని, ఇప్పటివరకు 2 లక్షల 41 వేల 39 మంది రైతులు మాత్రమే ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, తక్కిన రైతులందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకుగాను రైతులకు అవగాహన కల్పించాలని, మీ-సేవ లేదా వ్యవసాయ విస్తరణఅధికారుల దగ్గర లాగిన్ చేసుకోవాలని చెప్పారు. దీనివలన కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల కింద రైతులు లబ్ధి పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .రానున్న కాలంలో వ్యవసాయ రంగం మొత్తం డిజిటలైజేషన్ చేయనున్న దృష్ట్యా ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించి అందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ అయ్యేలా చూడాలని ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, వ్యవసాయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## మంత్రిని కలిసిన చైర్ పర్సన్ కుసుమా బాబు, వైస్ చైర్ పర్సన్ మల్లేశ్వరిలు



**కోదాడ, మేజర్ న్యూస్:** భారీ నీటిపారుదల పౌరసరఫ్రాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం హుజూర్నగర్ నియోజకవర్గ పర్యటనకు వచ్చిన సందర్భంగా కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరిలు మర్యాదపూర్వకంగా కలిసి మంత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా మూత్రం గా బాధ్యతలు చేపట్టిన చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రావారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, ధావల్, కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా 34 వ వార్డు కౌన్సిలర్ గంధం బాలయ్య పాండు ఆధ్వర్యంలో చైర్ పర్సన్ కుసుమ బాబును కలిసి ఘనంగా సన్మానించారు.

## మాత శిశు కేంద్రం భవన నిర్మాణాలను వేగవంతం చేయాలి

### నెల రోజుల్లో ప్రారంభానికి సిద్ధంగా ఉండాలి
### వారం రోజుల్లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తాం
### హాస్పిటల్ కావాల్సిన ఎక్యూప్‌మెంట్ కోసం ప్రతిపాదనలు పంపించాలి
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** మాత శిశు కేంద్ర భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వచ్చే నెలలో ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.బుధవారం సూర్యాపేట మాత శిశు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కోదాడలో నవజాత శిశువును వదిలేసిన ఘటనపై జిల్లా కలెక్టర్ దీర్ఘాంతి వ్యక్తం చేశారు.ఆడ శిశువులను పుట్టగానే వదిలేయడం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు.. సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఉయ్యాల ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైతే పిల్లలను వద్దనుకుంటారో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఉయ్యాలలో శిశువును ఉంచాలని సూచించారు.కోదాడలో నవజాత శిశువును కాపాడిన ఏఎన్ఎం ను కలెక్టర్ అభినందించారు. వచ్చే నెలలోపు మాత శిశు కేంద్రం పైన నిర్మిస్తున్న భవన నిర్మాణాలను పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.. వచ్చే వారం మరోసారి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మాత శిశు కేంద్రంలో కావాల్సిన ఎక్యూప్ మెంట్ కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు.సిబ్బంది సమయపాలన పాటించాలని నిత్యం హాస్పిటల్ లో రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ,సి.ఎస్.ఆర్ఎమ్ఓ జనార్ధన్ రెడ్డి, డాక్టర్స్, డిడబ్ల్యూఓ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లుగా తీర్చిదిద్దాలి

## ఆ బాధ్యత అధ్యాపకులది

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌:** విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు గా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ ల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యాపకులకు సూచించారు. అవస రమైతే ప్రతిరోజూ అదనంగా రెండు గంటలు ఎక్స్ట్రా క్లాసులు తీసుకుని విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లండని అన్నారు. బుధవారం నల్లగొండ కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు ఆలోచించా లన్నారు. ఇంటర్మీడియట్ జీవితంలో టర్నింగ్ పాయింటని,ఈ దశలోనే భవిష్యత్ నిర్ణయమవుతుందని చెప్పారు.విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూ రంగా ఉండి పుస్తకాలపై దృష్టి పెట్టాలని సూచించారు. లక్ష్యాన్ని స్పష్టం గా నిర్ణయించుకుని కష్టపడి చదివితే తప్పకుండా విజయం సాధిం చగలరన్నారు.భవిష్యత్ లో ఎఐ (కృత్రిమ మేధస్సు) రంగంలో కూడా అవకాశాలు విస్తృతంగా ఉంటాయని, ఆ దిశగా ఆలోచించాలని చెప్పారు. బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు, స్వంత ఊరికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఎంత మంది విద్యార్థినులు డాక్టర్లు కావాలని లక్ష్యంగా పెట్టుకుంటారో, అంతమందిని చదివించేందుకు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఐఏఎస్, డాక్టర్, ఇంజనీర్ కావాలనే లక్ష్యాల కోసం నాపూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థిను లందరికీ ఎంసెట్ కోచింగ్ మెటీరియల్ సదుపాయం ఇస్తామని తెలి పారు.ప్రతిరోజు రెండు గంటలు అదనపు తరగతులు నిర్వహించాలని అధ్యాపకులను ఆదేశించారు.విద్యార్థులు ప్రతిరోజు 10 గంటలుకష్టపడి చదువుకోవాలనివిద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో చదవాలి. కళాశాలకు నూతన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.ఆదివారం లోపు పాత బిల్డింగ్ ను కూల్చి నూతన బిల్డింగులకు కట్టడానికి ప్లాన్ చేయండని కమిషనర్ కు చెప్పారు. తిప్పర్తి ,కనగల్లు మండలంలో ఇప్పటికే జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నగర మేయర్ బుర్రి చైతన్య , జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ లు మాట్లాడారు. ఆర్డీవో వై అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అశ్రప్ అమిర్ అలీ. కళాశాల ప్రిన్సిపల్ ఎం పద్మ పాల్గొన్నారు.

# యూరియా కు ఆన్ లైన్ విధానం ఎత్తివేయాలి

## శెట్టిపాలెం సహకార బ్యాంకు ముట్టడి



**మిర్యాలగూడ (వేమలపల్లి), మేజర్ న్యూస్:**యూరియా ఆన్ లైన్ విధానాన్ని రద్దు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి శ్రేణులు గ్రామ రైతులతో కలిసి శెట్టిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ను ముట్టడి చేసి, యూరియా పంపిణి ని అడ్డుకున్నారు.ఈ సందర్భంగా పోలీసులకు బిజెపి శ్రేణులకు మధ్య వాగ్వాదం జరగడంతో రైతులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు కట్టా మల్లేష్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు పెదమాం భరత్ మాట్లాడుతూ యూరియా ఆన్ లైన్ విధానంతో రైతులు గోసపడుతున్నారని,బుకింగ్ సమ యం లో రెండు మూడు నిమిషాలలోనే యూరియా పూర్తిగా అయి పోతుందని, అన్నిగ్రామాలకుసంబంధించిన కో-ఆపరేటివ్ బ్యాంకులలో ఆ గ్రామానికి సంబంధించిన రైతులకు యూరియా అందించాలన్నారు. ఆన్ లైన్ విధానం తో పాస్ పుస్తకాలు పట్టుకొని రైతులు రోడ్ల వెంట తిరుగుతున్నారని ఆన్ లైన్ విధానం తెలియని రైతులు ఒక్క దశలో యూరియా అందలేదని వరి పొలాలకు ఇప్పుడు యూరియా అత్యవసర మని యూరియా అందకపోతే రైతులు తీవ్ర నష్టపోతారనినిరక్షరాశులయిన రైతులు,మహిళారైతులు , ఆన్ లైన్ విధానం తో తీవ్ర ఇబ్బంద ులకు ఎదుర్కొంటున్నారన్నారు, శెట్టిపాలెం గ్రామానికి సంబంధించిన రైతాంగానికి యూరియా దొరకడం లేదని ప్రతిరోజు టన్నుల కొద్దీ యూరియా వస్తున్న యూరియా కొరత గ్రామంలో తీవ్రంగా ఉందని, కోపరేట్ సొసైటీ ఉన్నప్పటికీ యూరియా దొరకపోవడం బాధాకరమని తక్షణమే ప్రత్యేకంగా శెట్టిపాలెం గ్రామ రైతులకు యూరియా తీసుకు రావాలని ఏఈవో కిషన్ నాయక్ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్ర మంలో భారతరాష్ట్రసమితి భారతీయ జనతాపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గంధమల్ల రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులకు చెక్కుల పంపిణీ



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్‌:** కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అదనపు కలెక్టర్ భాస్కరరావు, తో కలిసి 412 మంది రైతులకు ఎకరానికి 24 లక్షల 50 వేల చొప్పున 87 ఎకరాలకు 22 కోట్ల 80 లక్షల 58 వేలు గంధమల్ల బండ్ పోర్షన్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గంధ మల్ల రిజర్వాయర్ కోసం రైతులు భూములు ఇవ్వడం వలన ఎనిమిది మండలాలలో50 వేల ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులు బాధపడకుండా ఉండేందుకు రిజర్వాయర్ కట్టిన తర్వాత ఉపాధి కోసం, వారి కుటుంబాలకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భూ సేకరణ విషయంలో రైతుకు ఇంత పెద్ద మొత్తాన్ని ఇప్పించిన ఘనత కలెక్టర్, అదనపు కలెక్టర్ దే అని అన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ గంధమల్ల రిజర్వాయర్ కోసం భూములు ఇచ్చిన రైతుల కోసం చెక్ లను పంపిణి చేయడం జరిగిందని, ఈ పరిహారం తో రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇరిగేషన్ యస్ ఈ రవీందర్, ఈ ఈ రఘునాథ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,, తుర్కపల్లి తాహసిల్దార్ జలకుమారి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి సన్మానం



వలిగొండ, మేజర్ న్యూస్‌ఃమున్సిపల్ ఎన్నికల్లో బీసీ వర్గాలకు ప్రాధాన్యత కల్పించి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతగా, బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బీసీ వర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని సాయిని యాదగిరి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా బీసీలకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని వర్గాల అభివృద్ధే తన లక్ష్యమని, బీసీల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న రెండేళ్లలో నల్లగొండ పట్టణాన్ని స్మార్ట్ సీటుగా తీర్చిదిద్దుతా

(మొదటి పేజీ తరువాయి)

లో వోల్టేజ్ సమస్యను తొలగించేందుకు పట్టణం చుట్టూ సబ్ స్టేషన్ ల నిరా ్మణంతో పాటు, లైన్ల షిఫ్టింగు వంటివి చేపట్టామని ,900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు జరుగుతున్నాయని, అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నావ ని, బొట్టుగూడ మాదిరిగానే మరికొన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తా మని, 20 కోట్ల రూపాయలతో చేపట్టిన న్యాక్ భవనం నిర్మాణంలో ఉం దని, 84 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాన్ని పూర్తి చేయడం జరిగిందని, ఎస్ఎల్ బీసీ సొరంగం లైనింగ్ పనులు నిన్నటి నుండి ప్రారంభమయ్యాయని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సాగునీటిని అందిస్తున్నామని, లతీఫ్ షాబ్ గుట్ట ,బ్రహ్మంగారి గుట్టకు ఘాట్రోడ్ల నిర్మా ణం ,ఔటర్ రింగ్ రోడ్డు, 8 సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, పట్టణాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తామని, రాబోయే రెండు సంవత్సరాలలో స్మార్ట్ సిటీ ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు. అంతేకాక పారిశ్రామి కంగా నల్గొండ ను అభివృద్ధి చేసి పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దామని, అన్ని కాలనీలలో పార్కులు, రోడ్లు, డ్రైనేజీ అన్ని వసతు లతో అభివృద్ధి చేస్తామని, సమస్యలను ప్రజలు సమస్యలను మేయర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇకపై నల్గొండ పట్టణం ప్రశాంత తకు మారు పేరుగా ఉండేలా రౌడీయిజం, గంజాయిజల పై ఉక్కు పాదం మోపుతామని, పేదవాడి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, పట్టణాన్ని మరిం త అభివృద్ధి చేసేందుకు చర్యలు తీస ుకుంటామన్నారు. ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్కుల అభివృద్ధికి పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. పార్కుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదంతోపాటు, వాకింగ్ ట్రాక్లు ఏర్పాటు చేయడం సంతోషమని, దీనిని ఆదర్శంగా తీసుకొని ఇతర మున్సిపాలిటీలో సైతం అభివృద్ధి కార్యక్రమా లను చేయాలని ,అలాగే నల్గొండలో తాగునీరు, శానిటేషన్ ,డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం బాగున్నాయని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణవాసులుసేదదీరేందుకు పార్కులు ఉపయో గపడతాయని, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ఆదేశాల మేరకు పట్టణం లోని అన్ని పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణా ళిక రూపొందిస్తున్నట్లు తెలి పారు. ప్రజలు పార్కుల నిర్వహణలో భాగ స్వాములు కావాలని, బొట్టుగూడ ప్రభు త్వ పాఠశాల అంతర్జాతీయ ప్రమా ణాలతో కూడుకొని ఉందని, నాణ్య మైన విద్య ,అహ్లాదకరమైన వాతా వరణంలో అందించడంలో ప్రజలు సహక రించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ లో శానిటేషన్ హై జీన్ ముఖ్యమని, అందువలన ప్రజలు బయట ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని ,వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నల్గొండలో ఉష ్ణగ్రతలను దృష్టిలో ఉంచుకుని ఎండ వేడిని తగ్గించేందుకు పచ్చదనాన్ని పెంపొం దిం చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నల్గొండను రాష్ట్రంలోనే ఉన్నత కార్పొరేషన్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు .మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో పార్కుల్లో అహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా, ప్లేగ్రౌండ్ ఆట వస్తువులు, సుందరీ కరణ, పార్కులకు వచ్చిన వారు సేద తీరేందుకు అన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, చెత్త రహిత కార్పొరేషన్ గా నల్గొండ ను అభివృద్ధి చేయాలన్నదే మంత్రి ఉద్దేశమని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ అలీ మహమ్మద్, కార్పొరేటర్లు వేదశ్రీ, సాయి ,కేసాని వేణుగోపాల్ రెడ్డి తదితరులు మాట్లాడారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం,తదితరులు ఉన్నారు.ం

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి



**తుర్కపల్లి , మేజర్ న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అనా న్నరు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులకు ఉపాధి హామీ జాబ్ కార్డులు జారీ చేయాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పనులపై గ్రామ పంచాయతీల వారిగా పురోభివృద్ధినీ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు , వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకు 12,000 చెల్లించే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ అనంత్ రెడ్డి, హౌసింగ్ ఏఈ నరేష్, ఏపీవో నారాయణ ,ఈసీ యశోద, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ పథకంను సద్వినియోగం చేసుకోవాలి



మోత్కూర్, మేజర్ న్యూస్: పీఎం విశ్వకర్మ పథకంను సద్వినియోగం చేసుకోవాలని ర్యాంప్ ప్రాజెక్టు జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రం జిత్ కుమార్ కోరారు. బుధవారం స్థానిక మహిళ సమాఖ్య కార్యాల యంలో ర్యాంపు ప్రాజెక్ట్ లో భాగంగా జిల్లా ఈడీసీ మేనేజర్ ఆధ్వర్యం లో పీఎం విశ్వకర్మ పథకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా సంప్రదాయ వృత్తిదారులు,శిల్పులు,సూక్ష్మ,చిన్న, మధ్య తరహా వ్యాపారవేత్తలకు సుమారు 35 మందికి పథకం ప్రయోజనాలు, రుణ సదుపాయాలు, శిక్షణ, టూల్ కిట్ సహాయం, వ్యాపార అభివృద్ధి అవకాశాలపై ట్రైనర్ అశోక్ వివరించారు.బ్యాంకులు వాటి పరిమితులు, విధి విధానాల ప్రకారం రుణాలు మంజూరు చేస్తాయని వాటి షరతులు, తదితర అంశాలను ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీ సర్ ప్రవీణ్ , తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ వివరిం చారు. ర్యాంపు కార్యక్రమం ద్వారా ఎంఎస్ఎంఈ ల పనితీరును మెరుగుప రచడం, నైపుణ్య అబి.వృద్ధి, ఆర్థిక సహాయం, టూల్ కిట్ ప్రోత్సాహకాలు, డిజి టల్, మార్కెటిం గ్ మద్దతు కల్పించడం, సామర్థ్య వృద్ధి సాధించడం లక్ష్యంగా పెట్టుకు న్నట్లు తెలిపారు.ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం పట్ల అవగాహన కల్పిం చడంతో పాటు, లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించేందుకు ఈ సెమినారు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈడీసీ అసిస్టెంట్ మేనేజరు మహేష్ ,లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన



నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు పాఠశాల ఎకో క్లబ్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ,ప్రకృతి వనరుల సద్వినియోగం,పారిశుద్ధ్యనిర్వహణ ఆవశ్యకత తదితర అంశాలపై ఇంపాక్ట్ ట్రైనర్ కొత్త లక్ష్మణ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి చర్చాగోష్టి లో ప్రతిఒక్కరు పర్యావరణహితానికై పాటుపడాలని మానవాళి మనుగడ ప్రకృతి పరిరక్షణతోనే ముడిపడి ఉందని, కుటుంబంలోని ప్రతివ్యక్తి విధిగా ఒక మొక్క అయినా నాటి సంరక్షించాలని కోరారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఇంపాక్ట్ సభ్యులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు పాఠశాల ఎకో క్లబ్ ఇన్చార్జి ఎం జానకి రాములు ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ ఎన్ నరసింహారావు బి బికోజి ఎం యాదగిరి కే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని చొల్లేడు గ్రామానికి చెందిన గాద గోని బజారు ఇటీవల అనారోగ్యం తో మరణించినారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుదవారం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతుగా రూ.12,000 రూపాయల ఆర్థిక సహయంను అందజేసి మాన వత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో చోల్లేడు గ్రామ శాఖ అధ్యక్షులు గోదాల సాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పగిళ్ల సత్తయ్య, మండల అధికార ప్రతి నిధి వనం లింగయ్య, మండల కార్మిక శాఖ అధ్యక్షులు కట్కూరి శంకర్, మాజీ ఎంపీటీసీ బొడ్డు నర్సింహా, వార్డు సభ్యులు బొడ్డు స్వామి, కట్కూరి శ్రీను బొడ్డు పెద్ద నర్సింహా, దోటి నాగరాజు, బొడ్డు రవి, బైరుగొండ ప్రేమ్, శివరాత్రి మహేష్, వీరమళ్ళ సైదులు, నారగోని సైదులు,వంగూరి శంకర్, బొడ్డు మహేష్, వనం వెంకన్న, కొంక శ్రీను, స్వామి,శివరాత్రి ఇద్దయ్య పాల్గొన్నారు.

## ఘనంగా జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన



**కోదాడ, మేజర్ న్యూస్ః** కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్ లో గల స్థానిక ప్రాథమిక పాఠశాలలో బుధవారం సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్ర మం అత్యంత వైభవంగా జరిగింది. మాతృదేవోభవ ఛారిటబుల్ సొసైటీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిప ల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ బాబు ,వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు లు ముఖ్య అతిథిలుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యా దేవత అయిన సరస్వతి దేవి విగ్రహన్ని పాఠ శాలలో ప్రతిష్ఠించడం విద్యార్థుల్లో క్రమశిక్షణ, జ్ఞాన సముపార్జన పట్ల ఆసక్తిని పెంచుతుందని తెలిపారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాతృదేవోభవ ఛారిటబుల్ సొసైటీ సభ్యులను, విగ్రహ దాత దేవరశెట్టి సొమ్మమ్మ జ్ఞాపకార్థం కుమారుడు దేవరశెట్టి లక్ష్మి నారాయణ , పుష్పవతి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ స్వప్న, ఆర్యవైశ్య పెద్దలు పైడిమర్రి వెంకటనారాయణ, ట్రస్ట్ అధ్యక్షులు పబ్బా గీత,దేవి, ,సెక్రటరీ ఓరుగంటి రమా, ,కోశాధికారి యాద రాణి,బొగ్గారాపు రేఖ ,మంజుల, యాద శ్రీనివాసరావు,ఓరుగంటి దీపిక,ధనలక్ష్మి, ఇమ్మడి సంధ్య సతీష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామంలో లింగాల సైదులు తల్లి కుమారమ్మ మరణించడం జరిగింది. బుధవారము వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ శివారెడ్డి గూడెం గ్రామ శాఖ తరపున వారి కుటుంబానికి రూ.16000 వేల రూపాయలు ,వారాల రేవంత్ రెడ్డి రూ.10000 వేలు ,లింగాల సైదులు మిత్రులు రూ.10000 వేలు ,మేకల రవీందర్ రెడ్డి రూ.5000 వేల ఆర్థిక సహాయం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డిగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సరసాని నర్సిరెడ్డి,మాజీ సర్పంచ్ పిసర్ల మహిపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నారి రాజేందర్ ,సీనియర్ నాయకులు మేకల రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు బొక్క సంతోష్ రెడ్డి,నోముల వెంకట్ రెడ్డి, వారాల వాసుదేవరెడ్డి, పిసర్ల రవీందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన పద్మశాలీలు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన చిలికూరి సుధ -బాలకృష్ణ ను పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.పద్మశాలి సంఘం స్టీరింగ్ కమిటీ, పట్టణ కమిటీ నాయకులు భారీ గజ మాలతో చైర్ పర్సన్ దంపతులను సత్కరిచారు. అనం తరం 14 వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించారు. పట్టణ చరిత్రలో పద్మశాలి ఆడపడుచు చైర్మన్ గా ఎన్నిక కావడం పట్లహర్షం వ్యక్తం చేశారు. పద్మశాలి బిడ్డకు కి చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి పద్మశాలీలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా చైర్మన్ సుధ -బాలకృష్ణ మాట్లాడుతూ మిర్యాలగూడ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తాననితెలిపారు.ఈకార్యక్రమంలో అధ్యక్షులు రాంబాబు, బావండ్ల పాండు, డాక్టర్ గుండు అంజయ్య, డాక్టర్ మిర్యాల కృష్ణయ్య, క్యామా వెంక టేశం, యర్రమాద దుర్గమ్మ, రాపోలు వెంకటేశ్వర్లు, బొల్లా లక్ష్మీనారా యణ, రావిరాల నాగేందర్, కోడి జనార్దన్, చిలుకూరి రమాదేవి పట్టణ కమిటీ సభ్యులు స్టీరింగ్ కమిటీ సభ్యులు, కుల బహోత్తములు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**తుర్కపల్లి, మేజర్ న్యూస్ః** ఇంటర్మీడియట్ టీనేజ్ లో తీసుకునే నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మో డల్ స్కూల్ ,జూనియర్ కళాశాలలో వీడ్కోలు పార్టీని నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ టీనేజ్లో విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని, రాబోవు కాలంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, రోజా, మహేష్, నవనీత, సునీత, సత్య సిద్ధాంతిని ,సరిత, చంద్రారెడ్డి ,నవీన్, కార్తీక్ ,రమణ, భవాని ,మధు, సునీల్, రమేష్ రెడ్డి, శివరంజని, అరవిందు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ కు సన్మానం



**హుజూర్ నగర్ రూరల్,మేజర్ న్యూస్:** ఫ్రూట్స్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దం నాగేందర్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు,ఐదో వార్డ్ కౌన్సిలర్ యరగాని సుష్మమురళిలను శాలువా పూలమాలతో సన్మానించి అభినందిం చారు.కార్యక్రమంలో ఫ్రూట్స్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు లింగరాజు, బా నోతు వెంకటేశ్వర్లు, షేక్ ఉస్మాన్, చాంద్ పాషా,నాగుల్ మీరా, శ్రీనివాస్,వెంకన్న పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ పోటీల్లో ఆలేరు విద్యార్థిని వాంకుడోత్ వైశాలి విజయం



**ఆలేరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొమ్మలరామారం లో ఫిబ్రవరి 15న నిర్వహించిన 45వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో ఆలేరు మండలానికి చెందిన విద్యార్థిని ప్రతిభ చాటింది.ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆలేరు 9వ తరగతి విద్యార్థిని వాంకు డోత్ వైశాలి ఈ పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచింది.విజేతకు నిర్వా హకులు సర్టిఫికేట్ మరియు మెడల్ అందజేశారు.విద్యార్థిని ని మండల విద్యా ధికారి ఎర్ర లక్ష్మీ అభినందించి,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వ దించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు మమత, రోహిణి,పార్వతి,రిష్మ,సంపత్,సువర్ణ పాల్గొని విద్యార్థినిని ప్రోత్సహించారు.

## భువనగిరి మున్సిపల్ చైర్మన్ కు శుభాకాంక్షలు



రాజపేట,మేజర్ న్యూస్: భువ నగిరి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ బుధవారం భువనగిరి పట్టణ కేంద్రంలో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జన రల్ స్థానంలో బడుగు వర్గాలకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు బుడిగే కరుణాకర్, బర్మ శ్రీశైలం,జూకంటి జానకి రాములు,మోటే నర్సింహులు, వల్పదాసు శ్రీకాంత్, గిరెడ్డి జితేందర్,రాంపల్లి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు వసతులు కల్పించాలి

## అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ మవుతున్నందున జిల్లాలోని మసీదులు, వద్ద అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికాం౦లను ఆదేశించారు.బుధవారం మినీ మీటింగ్ హాలులో రంజాన్ మాసం పురస్కరించుకొని శాంతి సంఘం సమావేశం జిల్లా అదనపు కలెక్టరు అధ్యక్షతన నిర్వహించబడం జరిగింది..ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసం ఏర్పాట్ల పై సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. నమాజ్ వేళ లో కరెంటు ఉండేలా చూడాలన్నారు. కరెంట్,మంచినీరు మసీదుల వద్ద పారిశుద్ధ్య పనులను వీధి దీపాలు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని వంటి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మసీదుల వద్ద పరిష్టమైన పారిశద్య పనులు చేపట్టాలని, మంచినీరు సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యం గా ప్రార్ధనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని అధికా రులకు తెలిపారు మున్సిపాలిటీ వార్డులలో మంచినీరు సమయానికి వచ్చు సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్ మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా జిల్లాను నిలపాలన్నారు.అడిషనల్ ఎస్పీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద అన్ని ఏర్పాటు లు చేస్తామని, రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుందని, సెక్యూ రిటీని ఏర్పాట్లు చేస్తామని, , అందరి సహకారంతో సామరస్య వాతా వరణంలో రంజాన్ మాసం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలి పారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , పోలీస్ అధికారులు,మత పెద్దలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి వరం లాంటిది ఎమ్మెల్యే కుంభం



వలిగొండ, మేజర్ న్యూస్ఃమండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పేదింటి ఆడపడుచులకు వరం లాంటిదని ఎమ్మెల్యే అన్నారు అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నిరుపేదలైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతున్నాయని అన్నారు అనంతరం మండలంలో కళ్యాణ లక్ష్మి 53, షాదీ ముబారక్.1, చెక్కులు మంజూరయ్యాయి ఆ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ తాహసిల్దార్ దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## దూదివెంకటాపురంలో మహిళా భవనం శంకుస్థాపన



**రాజపేట,మేజర్ న్యూస్:** దూది వెంకటాపురం గ్రామంలో మహిళా సంఘం భవనం నిర్మాణ కార్యక్రమానికి సర్పంచ్ నడిమింటి నరేష్ బుధవారం శంకుదస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నడిమింటి నరేష్ మాట్లాడుతూ.. గ్రామ మహిళల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అడిగిన వెంటనే రూ.10 లక్షలతో భవనం మంజూరు చేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇరుగదిండ్ల వెంకటేష ్,వార్డు సభ్యులు దగ్గుల రేణుక,జలకొండ రాజమణి, భీమగాని మహేష్, తాడురి పరమేష్, ఎం.డి. రేష్మ, ఏర్రోల్ల రవి, గొడిషెల కవిత, భీమగాని విగ్నేష్, వస్పరి మల్లేష్, పంచాయతీ కార్యదర్శి ఎం. గాంధీ నాయక్, మరియు గ్రామ ప్రజలు తదితరు పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్రింటర్ ను బహుకరించిన ఉపాధ్యాయుడు



**రాజపేట,మేజర్ న్యూస్:** మండలంలోని రఘునాథపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఎలగందుల వెంకటేష్ తన తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల అవసరాల నిమిత్తం రూ.20 వేల విలువైన ప్రింటర్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన దాతృత్వాన్ని పలువురు అభినందించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి చందా రమేష్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు వెంకట నరసమ్మ కు ప్రింటర్‌ను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసానికి అవసరమైన సదుపాయాల కోసం ఉపాధ్యాయులు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కవిత, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి,కరుణాకర్, శ్రీనివాస్,సరిత మరియు అంగన్వాడీ టీచర్ రజిత పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామికి పోచంపల్లి పట్టు వస్త్రాలు సమర్పణ



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారికి భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రం లోని కేంద్రంలోని పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో 15 రోజులపాటు నియమ నిష్ఠలతో మగ్గంపై నేసిన పట్టు వస్త్రాలను బుధవారము సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తడక వెంకటేశ్వర్లు ,మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు,ఉపాధ్యక్షులు భోగ నర్సింహ, అంకం మురళి, ప్రధానకార్యదర్శి భారత బాలరత్నం, సహాయ కార్యదర్శి కడవేరు చంద్రమౌళి, కోశాధికారి సంగెం చంద్రయ్య, సభ్యు లు గంజి అంజయ్య, గుండు పాండు, కర్నాటి అంజమ్మ, తడక యాదగిరి , అంకం పాండు ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, మేజర్ న్యూస్:** వీరభద్ర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.బుధవారం దేవరకొండ మండలం కమలాపురం జాతర సందర్భంగా వీరభద్ర స్వామి దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ కశిరెడ్డి రవీందర్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ రేపని ఇద్దయ్య,చెన్నారం సర్పంచ్ రమావత్ తులిసిరం, స్థానిక ఉప సర్పంచ్ బోదసు రాములు, నేనావత్ నాగార్జున,కీమా,వాగ్య నాయక్, సుదర్శన్, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పుర చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మొగుదాల పావని



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** చౌటుప్పల్ పురపాలక కార్యాలయంలో పుర చైర్మన్ గా మొగుదాల పావని రమేష్ గౌడ్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పురపాలకలో నెలకొన్న సమస్యల పరిష్కరించి ఆదర్శ పురపాలకగా తీర్చిదిద్దుతానని అన్నారు. అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ,విద్యుత్ దీపాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. విడతల వారీగా వార్డుల్లో అభివృద్ధి పనులు చేపపడతామన్నారు.కార్యక్రమంలో పుర కమిషనర్ గుత్తా వెంకట్రాం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉప చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి ఆయా వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలశీ పిఎసిఎస్ సొసైటీ నందు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్. బాలు నాయక్ కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది పంట వేసిన రైతులు కొనుగోలు కేంద్రంలో అమ్మి 8000 రూపాయలు మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అలివేలు, ఏవో. శ్రవణ్ కుమారి, అధికారులు, ముఖ్య నాయకులు , రైతులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా దేవరకొండలో ఎమ్మెల్యే బాలునాయక్ చేతుల మీదుగా పలువురు రైతులకు వ్యవసాయ శాఖ వ్యవసాయ యాత్రికరణ పథకం కింద స్ప్రేయర్స్ ,రొటేవేటర్లు అందించినట్లు చింతపల్లి మండల వ్యవసాయ అధికారి పీ. శ్రావణ కుమారి తెలిపారు.

# గణిత ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎంత ఉన్నారని , అందులో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్ట్ల వారిగా సిలబస్ మొత్తం పూర్తయిందా అని ఆరా తీశారు.ప్రతి రోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారాఅని అడిగి , ప్రతిరోజుఉదయాన్నే 5 గంట లకు విద్యార్థులకు వేకప్ కాల్ చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను గణితంలో కలెక్టర్ సూటిగా ప్రశ్నలు వేసి, విద్యార్థులకు బోర్డు పై అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు. పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుంది కాబట్టి ఇప్పటి నుండే కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని , పరీక్షలకు ఒక ప్రణాళిక వేసుకొని మంచిగా చదివి 100% శాతం ఉత్తీర్ణత పొంది మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పై స్థాయికి వెళ్లడానికి మొదటి మెట్టు అని కలెక్టర్ విద్యార్థులకు హిత బోధ చేశారు. విద్యార్థులు వెనుకబడిన సబ్జెక్టులపై ఒకటికి రెండుసార్లు చదివి తనకు తానే అంకితభావంతో వ్రాసి పరిశోధించుకోవాలన్నారు. బీద కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తరతరాలుగా మార్చేది చదువు ఒకటే మార్గం అని కలెక్టర్ హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి బోధన అందుతుందని, ఇప్పటి నుండే గ్రామాల్లో ప్రజలకు, విద్యార్థి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధన పై అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో ఉండే ప్రతి విద్యార్థి ప్రభుత్వ బడిలో చదువుకునేల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణోత్సవం

## వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది.శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములువేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక ం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు విశ్వేశ్వరు డైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా బుధవారం సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు

# మతసామ్రస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాలు

## ఈనెల 21 నుండి 23 వరకు ఉత్సవాలు ప్రారంభం



**చింతపల్లి, మేజర్ న్యూస్:** మత సామ్రాస్యానికి ప్రతీక హాజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు అని దర్గా ముత్తావలి .మహమ్మద్ చాంద్ పాషా అన్నారు. ఈరోజు బుధవారం పీకమల్లేపల్లిలో ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నామని , ఈ దర్గా మాణిమాహిత్యం కలదని, ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు వస్తుంటారని ఆయన అన్నారు. నల్గొండ జిల్లాతో పాటు నాగర్ కర్నూల్ ,రంగారెడ్డి, హైదరాబాద్ తో పాటు ఆంధ్ర మాచర్ల గుంటూరు నుండి భక్తులు దండోపతండాలుగా వస్తారని ఆయన అన్నారు. ఇట్టి ఉర్సు ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహిస్తామని ఆయన అన్నారు. 21 వ తేదీ 22వ తేదీ 23వ తేదీ మూడు రోజులు భక్తుల జన సందోహం మధ్య. స్వర్గీయ లతీప్ షాప్ ఇంటి నుండి ఒంట పై ఊరేగించుకుంటూ గంధం దర్గా వద్దకు తీసుకెళుతున్నట్లు ముత్తావలి . మహమ్మద్చాంద్ పాషా తెలిపారు. స్థానిక దేవరకొండఎమ్మెల్యే . బాలు నాయక్ తో పాటు పలువురు ప్రముఖులను ఉత్సవాలకు ఆహ్వానించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 57వ ఉర్సు సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. పైన శివాలయం ,కింద దర్గా ఇక్కడ ప్రత్యేకత. 22వ తేదీ ఆదివారం 41 వ అన్నదానం భక్త బృందం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కొండపైన ఓం శ్రీగిరి మక్క మహేశ్వర స్వామి 23వ వార్షికోత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తేదీ ఆదివారం ఉదయం శ్రీ మక్కా మహేశ్వర స్వామికి కళ్యాణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా హోమ కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. శ్రీ మక్కా మహేశ్వర స్వామి దేవాలయానికి వచ్చిన భక్తులు దర్శనం అనంతరము దర్గాకు వెళ్లి వస్తారని వారు తెలిపారు. ఇట్టి ఉర్సు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే తో పాటు పలువురు ప్రముఖులు అధికారులు భక్తులు వస్తారని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. దర్గా కమిటీ చైర్మన్ కె.వి .రమేష్ రాజు ,దర్గా కమిటీ సభ్యులు ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు. దర్గా కమిటీ చైర్మన్ కె.వి రమేష్ రాజు, , ఎండి జానీ మియా ,, తాల్ల కృష్ణ , జెల్ల .అబ్బయ్య, సి౼ వాచ్.. కృష్ణ , యూసఫ్ పాషా, , కే. రామదాసు, ఆర్గనైజర్ సయ్యద్ పాష తదితరులు ఉన్నారు.

# కర్ల రాజేశ్ కుటుంబానికి రైస్, నిత్యవసర సరుకుల పంపిణీ



**కోదాడ, మేజర్ న్యూస్:** పోలీసుల చేత చిత్రహింసలకు గురై మరణించిన కర్ల రాజేష్ కుటుంబానికి జిల్లా కలెక్టర్ నందాలాల్ పవర్ ఆదేశానుసారం బుధవారం ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ లు కర్ల రాజేష్ ఇంటి కి వెళ్లి తల్లి కర్ల లలితమ్మకి మూడు నెలలకు సరిపడ రైస్, నిత్యవసర సరుకులను అందజేశారు.అదేవిధంగా కర్ల లలితమ్మ కు ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యులు, వడ్డేపల్లి రామచందర్, మందకృష్ణ మాదిగ సమక్షంలో ప్రకటించిన డబల్ బెడ్ రూమ్, మూడెకరాల భూమి, పర్మినెంట్ జాబులను జిల్లా కలెక్టర్ సమక్షంలో అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో కోదాడ ఆర్ఐ రాజేష్, జి పి ఓ తండు నగేష్, ఏపూరి రాజు, 34వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఏపూరి సత్యరాజు, పంది పవన్ కుమార్, కుర్రి నాగరాజు, కర్ల శివ, జంగపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు: ఎమ్మెల్యే బాలు నాయక్

## 1కోటి 16లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు పంపిణి



**దేవరకొండ, మేజర్ న్యూస్:**దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి స్వయంగా పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం మూలంగా తక్కువ దిగుబడితోపాటు అధిక ఖర్చు మూలంగా రైతు నష్టపోతున్నారని తెలిపారు.కృత్రిమ మేదస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా దేవరకొండ డివిజన్ కి 1759 పనిముట్లు గాను 1కోటి 16 లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తారని అన్నారు.అదేవిధంగా త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున గ్రామానికి ఒక్క వాలంటరీ నియమించాలని ప్రభుత్వం యోచిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎడిఎ శ్రీలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఎంఎవో లు రవి కుమార్, రహేన, లక్పతి, యాదగిరి, రాజు, శ్రావణ కుమారి, రావుల పాండు, డిప్యూటీ చైర్మన్ జువేరియా తబస్సుం,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మరుపాకల అరుణ సురేష్ గౌడ్,కౌన్సిలర్లు హన్మంత్ సాయిచంద్ర గౌడ్, అజయ్ , యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డా. పల్లె కిషోర్ కుమార్‌కు ఇంటర్ నేషనల్ ఐకాన్ అవార్డు



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** తెలుగునాటకరంగ పద్యకళాకారుడిగా, తబలిస్టా, స్టేషన్ సింగర్ గా సంగీతమే ప్రాణంగా భావిస్తూ ముందుకు సాగుతున్న డాక్టర్ పల్లె కిషోర్ కుమార్,ఈనెల 17న నేషనల్ ఐకాన్ అవార్డు అందుకు న్నారు. సంగీతం,సామాజిక సేవా రంగాలలో డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ ప్రతిష్టాత్మక అవార్డు ప్రదానం చేశారు. డా. పల్లె కిషోర్ కుమార్ ప్రస్తుతం జనయేత్రి ఫౌండేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా వ్యవహారిస్తూ సామాజిక సేవాకార్యక్రమాలలో విశేష కృషి చేస్తున్నారు. ఇప్పటివరకు డాక్టర్ పల్లె కిషోర్ కుమార్, దాదాపు 175 కు పైగా జాతీయ స్థాయి అవార్డులు అందుకోవడం విశేషం. చెన్నై, బెంగళూరు, మైసూరు తో సహా పలు రాష్ట్రాలలో జరిగిన సేవా కార్యక్రమాలలో ఆయన ప్రతిభకు ప్రశంసలు దక్కాయి.డాక్టర్ పల్లె కిషోర్ కుమార్, విజయాలకు బాసట గా నిలిచి ప్రోత్సాహం అందిం చిన ఐఏఎస్ అధికారి రెహ్మాన్, ఎన్ కౌంటర్ ఆఫీసర్ నాగేశ్వరావు, హైదరాబాదుకు చెందిన సినీ దర్శకుడు మాగంటి ప్రసాద్ బాబు,జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థా పకులు డాక్టర్ మునీర్ అహమ్మద్ షరీఫ్ ల ప్రోద్బలం,అనేక మంది ప్రముఖుల సహకారంతో డా.కిషోర్ కుమార్ తెలుగు నాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. 2026 ఫిబ్రవరి 17న చెన్నై నగరం లో ఘనంగా నిర్వహించబడిన అమెరికాయూనివర్సిటీ ప్రెస్, ప్రపంచ శాంతి కోత సంస్థల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళా,సామాజిక సేవలకు అంకిర్ఘుమై పనిచేసేవ్యక్తులకుఅందించేపురస్కా రాన్ని డా. పల్లె కిషోర్ కుమార్ కు అందజేశారు.భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి మరెన్నో అవా ర్డు లు అందుకుంటూ, సంగీతంతో పాటు సామాజిక రంగంలో ముందుండి సమాజానికిమారంతగాసేవచేయాలని పల్లె కిషోర్ అభిమానులు ఆకాం క్షిస్తున్నారు. ఇంటర్ నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్న డా. పల్లె కిషోర్ కుమార్ కు జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు చెందిన 180 మంది వార్డు సభ్యులకు పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఈ శిక్షణ సభ్యులకు వారి బాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించేలా రూపొందిం చబడింది. ఈ శిక్షణను రెండు విడతలుగా... మొదటి విడత ఉరుమడ్ల లోని రైతు వేదికలో 16 నుండి 20వ తేదీ వరకు 90 మంది సభ్యులకు శిక్షణ ఇస్తున్నారు. రెండవ విడత మిగిలిన 90 మంది సభ్యులకు గుండ్రాంపల్లి లోని రైతు వేదికలో ఈనెల 23 నుండి శిక్షణ నిర్వహించనున్నారు. శిక్షణ తరగతుల్లో వార్డు సభ్యులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. కొత్త పంచాయతీ రాజ్ చట్టంలోని నిబంధనలు, గ్రామ పరిపాలన సాగించాల్సిన తీరుపై అవగాహన కల్పించడంతోపాటు, విధులు, బాధ్యతల గురించి వివరిస్తున్నారు. తమ వార్డు పరిధిలోని సమస్యల గుర్తింపు, అభివృద్ధి పనుల పర్యవేక్షణలో వార్డు సభ్యుల పాత్ర, గ్రామ సభల నిర్వహణ, ప్రాముఖ్యత, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలు ఎలా రూపొందించాలో బోధిస్తారు. గ్రామ పంచాయతీకి వచ్చే నిధులు, వాటిని వివిధ అభివృద్ధి పనులకు... పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీరు వంటి పనులకు ఎలా వినియోగించాలో వివరిస్తారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా చేరవేయడంలో వార్డు సభ్యులు అనుసరించాల్సిన విధానాల గురించి తెలిపారుఈ శిక్షణ తరగతులకు హాజరు కావడం వల్ల తమకు ఎన్నో విషయాలు తెలిశాయని ఉరుమడ్ల వార్డు సభ్యులు గంగాపురం రాము తెలిపారు. ప్రజలకు ఏ విధమైన సేవలు అందించవచ్చు ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్నానని ఎలికట్టే వార్డు సభ్యుడు జహంగీర్ తెలిపారు. ఈ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

## యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమైనాయి. స్వస్తివాచనం, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం పూజలతో బ్రహ్మోత్సవాలకు అర్చకులు శ్రీకారం చుట్టారు. తొలిరోజు ఉత్సవాల్లో పాల్గొన్న యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావుఈ నెల 18 నుండి 28 వరకు.. 11 రోజుల పాటు జరగనున్న బ్రహ్మోత్సవాలుఈ నెల 24న ఎదుర్కోలు, 25న కల్యాణం, 26న రథోత్సవం 28న నిర్వహించే అష్టోత్తర శతఘటాభిషేకం పూజలతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 28 వరకు ఆర్జిత సేవలు తాత్కాలికంగా రద్దు చేసిన ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్మ్డ్ విభాగం నుండి సివిల్ పోలీసులగా పదోన్నతి



**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:**జిల్లా ఆర్మ్డ్ పోలీస్ విభాగం (ఏఆర్) నందు కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నాగేశ్వరరావు, శ్రీధర్, భాస్కర్, వెంకటేశ్వర్లు, సోమయ్య, సుమన్, ఆనందరావు లు సివిల్ విభాగానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీ అయిన సిబ్బంది జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా బదిలీఅయినా సిబ్బందికి ఎస్పీ నరసింహ. మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్మ్డ్ విభాగం నందు క్రమశిక్షణతో పని చేశారని అభినందించారు. శాంతి భద్రతల విభాగంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడంలో ముందుండాలని తెలియజేశారు. కొత్త బాధ్యతలను సామర్థ్యంతో, నైపుణ్యంతో నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ కలిగి కొత్త అంశాలను. ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ నేరాల నివారణ, నేరాల ఛేదనలో నైపుణ్యం కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఎస్పీ వెంట అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, డి.ఎస్.పి నరసింహ చారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచంద్ర గౌడ్, ఆర్ఎస్ఐ అన్వర్, బదిలీ సిబ్బంది ఉన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** గీతాంజలి కాలేజ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న కటింగ్, టైలరింగ్ వృత్తి శిక్షణ శిబిరాన్ని బుధవారం సర్పంచ్ సిద్ధగొని శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు.ఈ శిక్షణలో కట్టింగ్,టైలరింగ్ వంటి వాటికి శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చును అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి, వార్డు సభ్యులు దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తోరుపునూరి రవి,జక్కి నగేష్, రక్తని పూర్ణిమ కుమార్,పొట్ట మంగమ్మ,గుంటిమిది విజయలక్ష్మి,గీతాంజలి కాలేజ్ బృందం,గ్రామ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవుళ్లను దూషిస్తున్న వ్యక్తి పై ఫిర్యాదు



**చిట్యాల, మేజర్ న్యూస్:**చిట్యాల మండలం నేరడ గ్రామస్తులలో ఆందోళన నెలకొంది. అంబేద్కర్ కాలనీలో మతం మారిన ఓ వ్యక్తి తన ఇంటిపై మైక్ ఏర్పాటు చేసి, హిందూ దేవుళ్లను దూషిస్తూ మత మార్పిడికి ఒత్తిడి చేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అతను క్రైస్తవుడిగా ఉంటూ ఎస్సీ మాదిగ పేరుతో ప్రయోజనాలు పొందుతున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. గ్రామస్తులు బుధవారం చిట్యాల ఎస్ఐ రవికుమార్, తహసిల్దార్ విజయకు ఫిర్యాదు చేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ బహుకరణ



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపాలిటీ లోని 13వ వార్డు ప్రాథమిక పాఠశాల లో జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మేకల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య, ఉపాధ్యాయులు ఉపేందర్,నాగమ్మ,జనసేన పార్టీ నాయకులు దుబ్బాక అశోక్ గౌడ్, గిలకత్తుల వెంకన్న గౌడ్,గంట లక్ష్మణ్, గంట సాల్మన్, సుధాకర్, సంపత్ ఉదయ్, నరేందర్,వరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**బొమ్మలరామారం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జెడ్పీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శంకుస్థాపన బుధవారం జరిగింది. 8 లక్షలు నిధులతో నాయిని పాపయ్య యాదవ్ ఇంటి నుండి గూదె ఎల్లయ్య వరకు నిర్మించానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, రాజేష్ పైలెట్ , కట్ట శ్రీకాంత్ గౌడ్,ఎల్లబోయిన జంగయ్య, గూదె బాల నరసింహ, వార్డు మెంబర్ మల్లేష్,రామకృష్ణ, ప్రవీణ్,పాల్గొన్నారు.

# ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డిఐఈఓ భాను నాయక్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమళ్ళ యాదయ్య ఆధ్వర్యంలో ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆశించారు. విద్యార్థి దశలో ఏకాగ్రతతో చదువుకోవడం వల్ల భవిష్యత్తు సంతోషమయంగా ఉంటుందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు సెల్‌ఫోన్లను ఎక్కువగా ఉపయోగించకూడదు అని అన్నారు. ఆరంభంలోనే తప్పటడుగు వేస్తే అది భవిష్యత్తును దెబ్బతీస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా వార్షిక పరీక్షలకు అన్ని విధాలా సంసిద్ధులు కావాలని సూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డి ఎస్ ప్రసాద్, బి.వాసు,ఎస్.కె భాషీరునిస బేగం, జి. సైదులు,ఆర్ గురవయ్య, బి.గోపమని, బిలలిత, జి శ్రీనివాస్, టి రమేష్,సిహెచ్ కృష్ణ,ఎం ప్రతాప్ టి వెంకటకృష్ణ, జి నవీన్ కుమార్,ఎస్ రవికుమార్, పి లక్ష్మయ్య,ఎం రమేష్,




కే కుమారస్వామి, సిహెచ్ జ్యోతి, ఏసాంబశివ రెడ్డి,పీ చిరంజీవి, ఎం ప్రభాకర్ రెడ్డి,టి వసంతలక్ష్మి, పీ నవీన్ కుమార్, ఎస్ కృష్ణారవింద్,వైరాణి,వి పున్నమ్మ ,బి భాస్కర్ వై విధ్యాసాగర్, సైదులు, ఆర్ చైతన్య, డాక్టర్ సతీష్, ఎం స్వాతి, జి సతీష్, ఈశ్వర చారి, డాక్టర్ ఎం చంద్రశేఖర్, శ్యాం సుందర్ రెడ్డి, రాజేశ్వరి, ఇందుమతి, లతీఫ్, అనురాధ, రజియా, సుల్తానా, లక్ష్మయ్య, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాల బిల్డింగు కోసం శంకుస్థాపన



మర్రిగూడ, మేజర్ న్యూస్: గ్రామ సంఘ భవన నిర్మాణం కోసం మండల కేంద్రంలో బుధవారం స్థానిక సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పది లక్షల రూపాయలతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఏపిఎంవెంకటేశం ఒక తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ పాలకవర్గ సభ్యులుఅధికారులు పాల్గొన్నారు.

## లక్ష్మయ్య మృతి బాధాకరం



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ నియోజకవర్గం, చందంపేట మండలం పోలెపల్లి గ్రామానికి చెందినమాల మహానాడు నాయకులు పెరుమాళ్ల లక్ష్మయ్య (44) అకాల మరణం చెందారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. వృత్తిరీత్యా మెకానిక్ అయినప్పటికీ, మాల మహానాడు ఆశయాల పట్ల నిబద్ధతతో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొనేవారు. లక్ష్మయ్య మృతి పట్ల మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, ఆయన మరణం బహుజన ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు.లక్ష్మయ్య భౌతికకాయాన్ని హైదరాబాద్ నుండి స్వగ్రామమైన పోలెపల్లికి తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే బహుజనవాది డాక్టర్ యేకుల రాజారావు, మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, జిల్లా నాయకులు శ్యామ్ సుందర్, దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, నియోజకవర్గ అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినకర్ తదితరులు గ్రామానికి చేరుకుని లక్ష్మయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు నారిమల్ల మల్లేష్, బయ్య శ్రీను, నంది వెంకటయ్య, ఎర్ర వెంకటయ్య, గోకమల్ల చెన్నయ్య, చేపూరి మురళి, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పానుగంటి శ్రీకాంత్, మరియు ఉపాధ్యా యులు నామ వెంకటేశ్వర్లు, నారుమళ్ల ఇద్దయ్య, చేపూరి చెన్నయ్య, జక్క మల్లికార్జున్ పాల్గొని లక్ష్మయ్య సామాజిక సేవలను స్మరించుకున్నారు. ఒక సాధారణ మెకానిక్ కుటుంబం నుండి వచ్చి సమా జం పట్ల బాధ్యతగా మెలిగిన లక్ష్మయ్య ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు.

## క్యాథలిక్ విశ్వాసులు దైవచింతన కలిగి ఉండాలి



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** క్యాథలిక్ విశ్వాసులు అత్యంత పవిత్రమైన తపస్సు కాలంలో 40 రోజుల ఉపవాస దీక్షను నిష్టతో,దైవ చింతనతో గడపాలని విచారణ గురువు ఫాదర్ సాగర్ తెలిపారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోనిసెయింట్ జోసెఫ్ చర్చిలో విభూది బుధవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ సాగర్ మాట్లాడుతూ శ్రమల కాలంలో ఓదార్పు,నిరీక్షణ, నిరంతరం ప్రార్థనతో తాము చేసిన పాపములకు పశ్చాత్తాపమును కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఈ సమయంలో ప్రార్థన, ఉపవాసం, దాన ధర్మాలు చేయాలని తెలిపారు.క్రీస్తుపై నమ్మకంతో బలం పొందాలని,నిరాశ పడకుండా ధైర్యంగా ఉండాలని అన్నారు.ఎక్కువ సమయం ప్రార్థనలో గడపాలని, సూచించారు. ముఖ్యంగాతపస్సు కాలం నందుప్రతి బుధ,శుక్రవారం అందరూ తప్పనిసరిగా సిలువ మార్గంలో పాల్గొనాలని పేర్కొన్నారు.తదనంతరం అందరి నుదుటిపై విభూది ధారణ చేసి,దివ్య సత్ప్రసాదాన్ని అందించారు.ఈ ప్రార్థనలో సిస్టర్స్ అనిత,గాలి సుందరమ్మ,దివ్య,బాల సుందరమ్మ,పుష్ప, అధిక సంఖ్యలో క్యాథలిక్ విశ్వాసులుపాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలను పొందాలి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** వ్యాపారంలో రాణించాలంటే వినియోగదారుల మన్ననలు పొందాలని 4వ వార్డు కౌన్సిలర్ భూక్య జ్యోతి లింగ నాయక్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం 18 వ వార్డు సుందరయ్య నగర్ లో జాయ్ పెయింట్స్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు బానోత్ సురేష్ నాయక్, శ్రవణ్ నాయక్ మాట్లాడుతూ తమ వద్ద అన్ని రకాల పెయింటింగ్స్ లభిస్తాయని తెలిపారు. గృహాలు, వ్యాపార, వివిధ వాణిజ్య సంస్థలకు కావలసినవారు పెయింటింగ్స్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగేష్, ఉపేందర్, మహేష్, సుధాకర్, పుల్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోతరాజు కుంటను పునరుద్ధరించాలి



**చిట్యాల,మేజర్ న్యూస్:** చిట్యాల పట్టణంలోని పోతరాజు కుంటను పునరుద్ధరణ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. కుంటలో చెత్తను డంపింగ్ చేయడం మూలంగా వర్షాకాలంలో నీరు నిలువ ఉండడం మూలంగా జాతీయ రహదారి గుండా రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. చిట్యాల పట్టణంలో చేపట్టిన జాతీయ రహదారి పనులను వెంటనే పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. హైవే అధికారుల నిర్లక్ష్యం మూలంగా నిత్యం వాహనదారులు పలు ప్రమాదాలకు గురికావడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మం డల కార్యదర్శి ఎండి అక్బర్ ,సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి ఎస్కె షరీఫ్, నాయకులు దేశ గాని బాలరాజు ,గుండాల సత్తయ్య , పి. దేవేందర్, ఏళ్ల రవి, కృష్ణ ,మెండ నరసింహ, కన్నెబోయిన సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ షూ పంపిణీ




**కట్టంగూర్, మేజర్ న్యూస్:**లయన్స్ క్లబ్ నోబెల్ నల్గొండ ఆధ్వర్యంలో మండలంలోని ఎరసానిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు 25వేల విలువైన స్పోర్ట్స్ డ్రెస్సు,షూ లను బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, గ్రామ సర్పంచ్ ఆకిటి శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతా యాదగిరి, క్లబ్ అధ్యక్షులు తంతెనపల్లి సైదులు, సభ్యులు ముప్పిడి మల్లయ్య, యాపాల బాషిరెడ్డి, మోహన్ రెడ్డి, కొమ్మనబోయిన మారయ్య, కర్ణాకర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కొరివి యాదమ్మ, ఉపాధ్యాయులు గాలి సంధ్యారాణి, బి.శ్రీనివాస్, తరాల పరమేశ్ యాదవ్, జానపాటి శంకర్, వార్డు సభ్యుడు రామచంద్రు, పులకరం నాగరాజు, రవికుమార్ ఉన్నారు.

## పుర 6వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** చౌటుప్పల్ పురపాలక భాజపా పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ గా ఆలే శ్రీలత చిరంజీవి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పురపాలక కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెతో పుర కమిషనర్ గుత్తా వెంకట్రాం రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వార్డులో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయిస్తాం.పారిశుద్ధ్యంలో భాగంగా అంతర్గత మురుగు కాలువల నిర్మాణం చేపడతమన్నారు. ప్రయాణికుల కోసం ప్రత్యేక ప్రయాణికుల ప్రాంగణం ఏర్పాటు చేస్తామన్నారు. మౌలిక వసతులలో భాగంగా రహదారుల మరమ్మత్తులు, నూతన రహదారులు నిర్మాణం చేస్తానన్నారు. కార్యక్ర మంలో తోర్పునూరి లక్ష్మణ్, బత్తుల జనార్ధన్ , ముమ్మడి శివకుమార్, కడ్తాల శ్రీను,చీకూరి సాయిరాం,అరిగే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశంలో నెలవంక దర్శనం..

## నేటి నుంచే రంజాన్ ఉపవాసదీక్షలు ప్రారంభం



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:**సౌదీ అరేబియాలో నెలవంక కనిపించిన మరుసటి రోజు భారతదేశంలో ఉపవాసాలు ప్రారంభమవుతాయి. మంగళవారం సౌదీఅరేబియా లో నెలవంక దర్శనం ఇవ్వడం తో బుధవారం నుండి సౌదీ అరేబియా దేశంలో ఉపవాసా దీక్షలు ప్రారంభించారు. భారతదేశంలో బుధవారం నెలవంక దర్శనం ఇవ్వడంతో గురువారం నుండి పవిత్ర రంజాన్ ఉపవాసాలు ప్రారంభం అయ్యాయి.

రంజాన్ ఉపవాసలతో ముస్లింలు ఎంతో కఠోరమైన ఉపవాస దీక్షలు పాటిస్తారు. ముస్లింల పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ అవతరించినది రంజాన్ మాసంలోనే కావడంవిశేషం. రంజాన్ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాదీక్షలు పాటించి విధిగా ఫిత్రా జకాత్ దాన ధర్మాలు చేస్తుంటారు. పండుగలు జనజీవన ప్రవంతి లో భాగమైమనజాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉంటాయి. ఇస్లామీయ కేలండర్ తొమ్మిద వ నెల రంజాన్, ఈ మసాన్ని ముస్లింలు అత్యంత పవిత్ర మైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం దివ్య ఖురాన్ గ్రంథం రంజాన్ మాసంలో అవిర్భవించడమే. క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ప్రత్యేకత,

**రంజాన్ ఉపవాసాలు ఎందుకు పాటిస్తారు..**

రంజాన్ సమయంలో ఉపవాసం ఉండడం అనేది ముస్లిం సోదరులకు తప్పనిసరి. రంజాన్ నెలలో ఉపవాసం ఉందడం అనేది అల్లా పట్ల భక్తిని చూపిం చే ఒక మార్గం. అల్లా మానవునికి ఇచ్చిన ఆనందకరమైన జీవితానికి కృతజ్ఞతలు వ్యక్తపరిచే మార్గంగా చెప్పుకుంటారు. రంజాన్ నెలలో ఉపవాసం అనేది స్వీయ క్రమశిక్షణను, స్వీయ నియంత్రణను పాటించడమేనని ముస్లింలు భావిస్తారు. శారీరక కోరికలను అదుపులో ఉంచుకోవడానికి అధ్యాత్మిక అంశాలపై దృష్టి పెట్టడానికి రంజాన్ ఉపవాసం ఎంతో ఉపయోగపడుతుంది. . రంజాన్ ఉపవాసం వలనదానధర్మాలు చేయాలన్న ఆలోచనవస్తుంది. రంజాన్ మాసంలో ఉపవాసం ఉండడం వల్ల ఆత్మ శుద్ధి అవుతుందని ముస్లింలు భావిస్తారు. రంజాన్ అనేది కుటుంబం సమాజం కలిసి చేసే పండుగ ఉపవాసం విరమించేటప్పుడు భోజనాన్ని కలిసి పంచుకొని తింటారు. ఇదిఇరుగుపొరుగు బంధాలను బలోపేతం చేస్తుంది.కుటుంబసభ్యులతోబంధాలను నిర్మించుకోవడానికి ఇది ఒక నుంచి సమయం.రంజాన్ అనేది ముస్లిం సోదరులకు ఆధ్యాత్మిక నెల. ఇ అల్లాహ్ పట్ల భక్తిని చాటి చెబుతుంది.

**రంజాన్ నెలలో తారనీ సమాజ్ కు ప్రత్యేకత..**

పవిత్ర ఖురాన్ రంజాన్ మాసంలో అవతరించిన సందర్భాన్నిపురస్కరించుకొని ముస్లింలు ప్రతి రోజు అయిదు పూటల సమాజ్ తో పాటు రంజాన్ మాసంలో రాత్రి వేళలలో ప్రత్యేక తరావీ సమాజ్ చేస్తారు.ప్రత్యేక తరావీ సమాజ్ లో ఖురాన్ పఠనం ఉంటుంది.తరావీ సమాజ్ ను ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో అమలు చేస్తారు.

**రంజాన్ నెలలో జకాత్ కు ప్రాముఖ్యత..**

రంజాన్ నెలలో మరొక విశేషం జకాత్ అత్యధిక దానధర్మాలు చేయడం. సంపాదనాపరులైనసంపన్నులు తప్పకుండా రంజాన్ నెలలో జకాత్ ఆచరించాలని ఖురాన్ బోధిస్తోంది. తమ ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని జకాత్ అంటారు. జకాత్ పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు ఏడాది కాలంలో మిగిలిన తన సంపద నుండి 30 శాతం చొప్పున ధాన్యం,ధనం,వస్తు, కనకాలలో ఏదైనా నిరుపేదల కు దానంగా ఇస్తారు.సమాజంలోని పేదలు అందరితో పాటు పండుగనుకుటుంబం తో కలిసిసంతోషంగా జరుపుకొనడానికి జకాత్ ఉపయోగపడు తుంది.

**రంజాన్ నెలలో ఫిత్రా తప్పనిసరిచెల్లించాలి..**

రంజాన్ జకాత్ తో పాటు ఫిత్రా దానానికి రంజాన్ నెల లో ఎంతో ప్రాముఖ్యత ఉంది. మూడు పూటల తిండికి ఒంటినిండా బట్టకు నోచుకోని పేదలు సమాజంలో ఎంతో మందిఉన్నారు.సమాజంలోని అభాగ్యులకు, పేదలకు పండుగ సందర్భంగా దానం చేయాలని ఇస్లాం ధర్మం ఉద్బోదిస్తుంది. దీనినే ఫిత్రా అనిపిలుస్తారు.ఉపవాసదీక్షలు విజయవంతంగా ముగిసి నందుకు దేవుడిపట్లకృతజ్ఞత గా పేదలకు ఈ ఫిత్రా దానం విధిగా అందజేస్తారు. ఫిత్రా దానంలో 50 గ్రాములు తక్కువ రెండు కిలోల గోధుమలు గానీ, దానికి సమానమైన ఇతర ఆహారధాన్యాలను గానీ, దానికి సమానమైన ధనాన్ని గానీ పంచిపెట్టాలి. ఫిత్రదానం కుటుంబంలోని సభ్యులందరి తరపునపేదలకుఅందజేయాలి. రంజాన్ మాసంలో చేసే ఒక్క రూపాయి దానానికి 70 రూపాయల పుణ్యం దక్కుతుందనేది ముస్లింల నమ్మకం దైవ ప్రవక్త ఫిత్రా ధనాన్నివిధిగానిర్ణయించడానికి ప్రధాన కారణం ఉపవాస దీక్ష నియమాన్ని పాటించే సమయంలో హృదయంలో కలిగే చెడు తలంపులు, ఆలోచనలు, నోటినుంచి వెలువడే అసత్యాలు, ఇతర పొరపాట్లు జరుగుతూ వుంటాయి. ఇలాంటి అనాలోచిత పొరపాట్లు అన్నీ ఫిత్రాదానంవలన క్షమించ్ బడతాయి అని దైవ ముహమ్మద్ ప్రవక్త తెలిపారు.

**మతసామరస్యానికి సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్..**

రంజాన్ నెలలో జరిగే ఇఫ్తార్ విందులలో అత్మీయత సహృద్భావాలు ప్రసుష్టమవుతాయి. పరస్పర ధోరణికి, విశాల ఆలోచనదృక్పథానికి ఇవి నిదర్శనం.పవిత్రఆరాధనలకు ధార్మికచింతనకు,దైవప్రీతి,క్రమశిక్షణకు, దాతృత్వానికి రంజాన్ నెల అలవాలం అవుతుందని. మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి దైవ ప్రవక్త మహమ్మద్ సాల్లలహూఅలయివాసల్లెం సూచించారు.

**ఈద్ ఉల్ ఫితర్ సమాజ్..**

అల్లా రక్షణ,కరుణనుఅందరు పొందాలన్న ఆశయంతో ఈద్గా వద్దకు తరలివెళ్లి పండుగ ప్రత్యేక ఈదల్ ఫితర్ నమాజు చేస్తారు. వెళ్లే ముందు తలంటూ స్నానము చేసి కొత్త వస్త్రాలు, పరిమళ ద్రవ్యాలతోవాతావరణమంతా అహ్లాదకరమవుతుంది. ధనిక, పేద తారతమ్యాలను వీడనాడి సహృదయాలతో సద్భావనలతో ఒకరినొకరు అలింగనం చేసుకుంటారు. ద్వేషాలన్ని సమసి ప్రేమపూరిత వాతావరణం ఈదుల్ ఫితర్ ను జరుపుకుంటారు. ప్రత్యేకంగా చేసిన సేమ్యా షీర్ ఖుర్మా ను తినిపించుకొని ముస్లింలతో పాటు ముస్లిమేతర సోదరులు కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగించి అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగించి చిరుజీవితాన్ని ఆనందంతో నింపిపుణ్యకార్యాల వైపు దృష్టిని మారాల్చే రంజాన్ మాసం చైతన్యాన్ని కలిగించి ముందుకు సాగే ధైర్యాన్నిస్తుంది. రంజాన్ పండుగను పేద, ధనిక తేడా లేకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి రంజాన్ పండుగ సమాజును ఊరిబయట నిర్ణీత ప్రవేశా లైన ఈద్గాహ్ లలో చేస్తారు. అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలుతెలుపుకుంటారు. అనంతరంగతించిన తమ పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లి పూలు చల్లి, ఖురాన్ పఠించి తమ పూర్వీకులకు స్వర్గలోక ప్రాప్తి కోసం ప్రత్యేక దుఆలు చేస్తారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో చేసే ప్రార్థనలు ఫలించాలని, ఆఅల్లా దయతో ప్రలందరికీ మంచి జరగాలని ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదర సోదరీమణులందరికి అ దీవెనలు మెండుగా ఉండాలని మనమందరం కోరుకుందాం.

## గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు సంతు సేవాలాల్



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు సంత్ సేవలల్ అని 18వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను వారు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. దేశంలో గిరిజన, బంజారాలకు గుర్తింపు తెచ్చిన మహానుభావుడు సేవాలాల్ మహారాజు అని కొనియాడారు. ఎంతో ధైర్యం తెగువ ఉన్న గిరిజన జాతి అడవికి పరిమితమైందని అలాంటి తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తూ వస్తున్నారని అన్నారు. సేవలల్ ఆశయాలకు అనుగుణంగా ఆయన మార్గంలోనే పయనించాలని అన్నారు. గిరిజన అభ్యున్నతికి సేవాలాల్ బోధనలు ఆదర్శం, నీతి, న్యాయం, అహింసతో సమాజ నిర్మాణం సాధ్యమని చాటి చెప్పిన మహనీయుడు సంత్ సేవలల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాలోత్ కమల చంద్రు నాయక్, నిమ్మల వెంకన్న, రవి, ధర్మ, శ్రీను, గుండా లక్ష్మయ్య, బంటు శ్రీనివాస్, సత్యనారాయణ, మూడవతు స్వామి, జ్యోతి, రాములుపాల్గొన్నారు.

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** స్థానిక ఇందిరా భవన్ లో నియోజకవర్గ ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య గౌడ్, బ్లాక్ ఐఎన్టీయూసీ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డిలు కేక్ కట్ చేసి సంజీవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సు కోసం ఐఎన్టీయూసీ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షులు పాశం రామరాజు, మద్దం నాగేందర్, తోట లక్ష్మయ్య, కందుల వెంకన్న, శీలం వీరయ్య, నాగరాజు నాయక్, గడ్డం శ్రీను పాల్గొన్నారు.

## నాడు బురదగుంట .. నేడు రోడ్డు మార్గం..!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మర్రిగూడ మండల కేంద్ర పాత బస్టాండ్ నుండి ఎంపీడీవో కార్యాలయం వెళ్లే రహదారి రైతు వేదిక వద్ద కొన్ని సంవత్సరాలుగా బురద నీళ్లతో కూరుకుపోయింది. పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో నోచుకోని బురదగుంట మర్రిగూడ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ చొరవతో దాని రూపురేఖలే మారిపోయాయి. నిత్యం ప్రభుత్వ కార్యాలయాలకు బాటసారిలు వాహనదారులు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం గత పది సంవత్సరాల కాలంలో వామ్మో ఆ రోడ్డు నుంచి వెళ్లలేం అని వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యేవారు. ఈ ప్రధాన బురద గుంటపై పత్రికల్లో ప్రచురించినా కానీ అధికారులు ప్రజాప్రతితులు స్పందించక ఎక్కడ వేసిన గొంగడిలాగే మిగిలిపోయింది. సర్పంచ్ శిరీష లోకేష్ గౌడ్ తక్షణమే స్పందించి ఆ బురదగుంట స్థానంలో సిమెంట్ పైపులను ఏర్పాటుచేసి రోడ్డుగా తాత్కాలిక మరమ్మతులకు చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ తీసుకున్న నిర్ణయంతో గ్రామ ప్రజలతో పాటు వాహనదారులు బాటసారిలు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని దర్శించుకొన్న ఎమ్మెల్యే



**దేవరకొండ, మేజర్ న్యూస్:**దేవరకొండ మండలంలోని ముదిగొండ కమలాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ సందర్భంగా..రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా వర్థిల్లాలని వీరభద్ర స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేవరకొండ ప్రజలందరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, సమృద్ధిని నింపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.